నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు 4న స్పాట్ అడ్మిషన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

గ్రూప్ 1,2,3,4, బ్యాంకింగ్ , ఆర్ఆర్‌బి , రాష్ట్ర స్థాయి ,కేంద్ర స్థాయి ఉద్యోగాల కు ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత వసతి, శిక్షణ అందచేస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఈ నెల 4 న నల్గొండ పట్టణంలో గల విశ్వదీప్ విద్యాపీట్ హై స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులకు డిగ్రీ లో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8465035932 , 9010895239. సంప్రదించాలని తెలిపారు. గతంలో ఎస్సి స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారు అర్హులు కారని డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయ, పదవ తరగతి, డిగ్రీ, ఆధార్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటో లతో స్పాట్ అడ్మిషన్ కు హాజరు కావాలని పేర్కొన్నారు.

అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-త్రిపురారం

నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మండలం లో పర్యటించారు. మంగళ వారం నాడు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పెద్ద దేవుల పల్లి రిజర్వాయర్ ను పరిశీలించారు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కు నీటి విడుదల చేసిన నేపథ్యం లో ఈ రిజర్వాయర్ పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు పోలింగ్ బూతులను పరిశీలించి పోలింగ్ బూత్ లో ఉన్న మౌలిక సదుపాయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా చెక్ పోస్ట్ లో పనిచేసే అధికారులకు ఎండ తీవ్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-కట్టంగూర్

ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే ప్రజానాయకుడు భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి.జహంగీర్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ప్రజా నాయకుడిని గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వైవిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును, , ధర్మారెడ్డి కాలువ పనులను త్వరగా పూర్తిచేసి తాగు, సాగునీరు ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.35 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాపక్షంగా నిస్వార్థంగా నిలిచి , అనేక ప్రజా ఉద్యమాలను చేపట్టి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండి పోరాడిన వ్యక్తి ఎండి.జహంగీర్ అని అన్నారు. ఇప్పుడు ఉన్న భిన్న పార్టీల పార్లమెంట్ అభ్యర్థులు ప్రజా సమస్యల మీద పోరాడిన చరిత్ర లేదు అయినా డబ్బే ప్రధానంగా ఎంచుకొని ప్రజలను తప్పుదారి పట్టించే విషయం చేస్తున్నారు ప్రజలు వాస్తవం పరిస్థితులను గమనించి ఐదేండ్లకు మన భవిష్యత్తును నిర్ణయించే ఓటును ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రద్దు చేసే మతోన్మాద పార్టీకి బీజేపీకి ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, బొజ్జ చిన్న వెంకులు,గంజి మురళీ ధర్ జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, అవిశెట్టి శంకరయ్య రాచకొండ వెంకన్న, చౌగాని సీతారాములు, జిట్ట సరోజ,మల్లం మహేష్,కల్లూరి యాదగిరి, మండల కార్యదర్శులు అర్రురి శ్రీను, లుర్దు మారయ్య, చెరుకు పెద్దులు, చలకాని మల్లయ్య,మండల కమిటీ సభ్యులు రామస్వామి,మురారి మోహన్, కట్ట బక్కయ్య,మాద సైదులు,జాల రమేష్,గుడుగుంట్ల రామక్రిష్ణ,పందుల లింగయ్య ఉట్కూరి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

లోకసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టర్

ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎలాంటి సమస్యలు రాకుండా లోకసభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లోక సభ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈవీఎం మిషన్ల నిర్వహణ, వివి పాట్ స్లిప్పుల లెక్కింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి, సీసీ కెమెరాలు, భద్రతపై నల్గొండ ఆర్డీవోకు పలు సూచనలు చేశారు. నాగార్జున కళాశాల మైదానంలో ఏర్పాటు చేయబోయే డీఆర్సీ సెంటర్ ని సైతం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో రవి, ఎన్నికల శిక్షణా కార్యక్రమ నోడల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజర్ అధికారులకు షోకాజ్ నోటీసులు

- 676 మందికి నోటీసులు జారీ



లోకసభ ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరైన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు,సిబ్బందిక్లి కలెక్టర్ హరిచందన దాసరి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన లోక సభ ఎన్నికల పీఓ, ఏపీఓ ల శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.మొదటి రోజు శిక్షణా కార్యక్రమానికి మొత్తం 4,740 మంది పీఓ, ఏపీఓలు హాజరు కావాల్సి ఉండగా, 4064 మంది మాత్రమే హాజరయ్యారు. 676 మంది శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. దీంతో వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధులకు నియమించబడిన ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరైన వారందరికి తిరిగి ఈ నెల 3 న తిరిగి శిక్షణను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా గైర్హాజరైన సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె వెల్లడించారు.

షార్ట్ సర్క్యూట్ ,గ్యాస్ లీక్‌తో ఇల్లు దగ్ధం

- రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం
- తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-దేవరకొండ

షార్ట్ సర్క్యూట్ ,గ్యాస్ లీక్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం పట్టణంలో అయ్యప్ప నగర్ లో చోటుచేసుకుంది. సంఘటనలో రూ .50 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. పెను ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... డిండి మండలం వీరబోయినపల్లి తండాకు చెందిన కేతావత్ నిమ్మ లాల్ జ్యోతి దంపతులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవరకొండ పట్టణం అయ్యప్ప నగర్ లో ఇటీవల సుమారు రూ .కోటి వ్యయంతో రెండంతస్తుల నూతన గృహాన్ని నిర్మించుకొని ఫిబ్రవరి 23వ తేదీన గృహప్రవేశం చేశారు.క్రింది భవనము కిరాయికి ఇచ్చి పై అంతస్తు లో నిమ్మలాల్ దంపతులు నివాసం ఉంటున్నారు. దంపతులు ఇద్దరు ప్రభుత్వం ఉపాధ్యాయులు కావడం, ఒక్క పూట బడులు కావడంతో జ్యోతి ఉదయాన్నే వంటలు చేసే పనిలో నిమగ్నమైంది. గ్యాస్ స్టవ్ మీద వంట చేస్తూనే, మరో గ్యాస్ పొయ్యి ఆన్ చేస్తుండగా గ్యాస్ లీక్ కావడం గదిలో చీకటిగా ఉందని భర్త నిమ్మలాల్ కరెంటు స్విచ్ ఆన్ చేశాడు. దీంతో గ్యాస్ లీక్ కావడం ,షార్ట్ సర్క్యూట్ అయి ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి .వంటగది ,పడకగది, హాల్, బాత్రూములు సైతం మంటలు వ్యాపించాయి. మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఇంట్లో పాల్ సీలింగ్, కబోర్డ్స్ తో ఉండడం వల్ల తొందరగా మంటలు ఇల్లంత వ్యాపించడంతో మంటలను ఆర్పేందుకు వారి వల్ల కాలేదు. గ్యాస్ సిలిండర్ పేలుతదేమోనన్న భయం ఒకవైపు ,పాల్ సీలింగ్ కాలిపోయి మంటలు మీద పడుతుండడంతో భయాందోళనకు గురైన నిమ్మలాల్ జ్యోతి దంపతులు తమ ముగ్గురు పిల్లలను తీసుకుని అరుపులు కేకలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కట్టు బట్టలతో బయటకు పరుగులు తీశారు. దీంతో ఆస్తి నష్టం తప్ప ప్రాణ నష్టం జరగలేదు. భయాందోళనతో పై అంతస్తు నుండి కిందికి దిగిన నిమ్మలాల్ అగ్నిమాపక కేంద్రానికి, పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లో ఫర్నిచర్ ,ఫ్రిడ్జ్ ,టీవీ కబోర్డ్స్ బట్టలు ,బియ్యం ,ఇతర వస్తువులు సర్వం అగ్నికి హావుతయాయన్నారు.

ప్రాణం పోయినా బాగుండేది

బాధితుడు నిమ్మలాలు..

రెండేండ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై బయటపడిన. అప్పుడే ప్రాణం పోయినా బాగుండేదేమో..... ఇంత ఘోరం చెవిచూసేవాడిని కాదేమోనని దుఃఖంతో చూడటానికి వచ్చిన బంధువులు తోటి ఉపాధ్యాయులతో వాపోయాడు. అంతా కుదుర్చుకొని కొంత బ్యాంకు అప్పుతో ఇంటిని నిర్మించుకున్నాం ఇంతలోని ఈ ఘోరం జరగడం నా దురదృష్టకరం అన్నారు .ఈ ప్రమాదంలో దాదాపుగా రూ . 50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దుఃఖంతో కోరారు.

పలకలు పంపిణీ

నవతెలంగాణ-అడవిదేవుపల్లి

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉపేందర్ కుమారుడు (వివాన్షణ్ముఖ్) పుట్టినరోజు సందర్భంగా మండలకేంద్రంలోని 5 అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పలుకలు, బలపాలు అందజేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి,అంగన్వాడీ టీచర్లు మరియు పిల్లలు డాక్టర్ ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పిల్లలు వారి తల్లిదండ్రులు, సి హెచ్ ఓ పాల్గొన్నారు.



అశ్రునివాళి మధ్య జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ అంత్యక్రియలు

- పలువురి సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

జాతీయ అవార్డు గ్రహీత, జర్నలిస్ట్, ఆర్టిస్ట్, కార్టూనిస్టు, రిటైర్డ్ ఉపాధ్యయుడు దాసి సుదర్శన్ అంత్యక్రియలు అభిమానులు, కళాకారులు, సాహితీ వేత్తల అశ్రునివాళి మధ్యఅంత్యక్రియలు మంగళవారం జరిగాయి. సోమవారం మధ్యాహ్నం కన్ను మూసిన సుదర్శన్ పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఆయన ఇంట్లో ఉంచారు మధ్యాహ్నం పార్థివా దేహాన్ని సీతారాంపురంలోని ఆయన నివాసం నుండి ఊరేగింపుగా తాళ్లగడ్డ శ్మశానవాటికకు అంత్యక్రియలు నిర్వహించారు. మొదటగా ఆయన పార్థివా దేహాన్ని సాహితీ వేత్త వేణు సంకోజు, మానవ హక్కుల నేత పి.సుబ్బారావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మనోజ్, రాముడు శర్మ, డేగ వీటి, కిరణ్మయి, పోస్టల్ రామయ్య, టిటిఎఫ్ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత జ్వాలా వెంకటేశ్వర్లు, ప్రముఖ కార్టూనిస్టులు, ఆర్టిస్టులు శంకర్, చిత్ర, నర్సిం, రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగి చెన్నూరు రంగారావు, కౌన్సిలర్ పందిరి అనిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పందిరి కృష్ణ, మట్టిమనీషి వేనేపల్లి పాండురంగారావు, మిర్యాలగూడ జర్నలిస్టుల సంఘాల నాయకులు ఖాజా హమీదుద్దీన్, జివెంకన్న, మనోజ్, ఎస్కె అయూబ్, ఖాజా నాజీమోద్దీన్, నాగాచారీ, కిషోర్, రమేష్, మంద సైదులు, జంగా లక్ష్మణ్ యాదవ్, రంగా శ్రీనివాస్, రాంప్రసాద్, నాగయ్య సందర్శించి నివాళు లర్పించారు.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి సంతాపం

దాసి సుదర్శన్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సంతాపం ప్రకటించారు. సుదర్శన్ సాహితీవేత్తగా, రచయితగా నిబద్ధత తో పేద ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారని కొనియడారు. జర్నలిస్టుగా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం పాటుపడ్డారన్నారు. ఆయన మృతి సమాజానికి తీరనిలోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

- మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుపాదిల శ్రీనివాస్

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

భారీ మెజార్టీతో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తో గత నాలుగు దశాబ్దాలుగా మిర్యాలగూడ నియోజకవర్గానికి కు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జానారెడ్డి మీద అభిమానంతో వివిధ పార్టీలకు చెందిన వారు రఘువీర్ గెలుపు కోసం కృషి చేస్తామనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ కంచుకోముల శ్రీనివాస్ ,మండల నాయకులు బండి నాగేశ్వరరావు ,బండి నరసింహారావు , బీసీ సెల్ మండల అధ్యక్షులు రావుల నాగేశ్వరరావు, నక్కా వెంకటేశ్వర్లు ,రామావత్ దస్రు మేరావతు లాలు నాయక్ ,మూడవత్ సిపాయి, ధన్య సక్రనాయక్ కలకొండ హరీష్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపగాని హనుమంతు, మల్లికార్జున్ ,పిల్లి చిరంజీవి, రామాంజనేయులు,కుర్ర హాము, లచ్చు, కుర్ర అశోక్, బంగారు, పసుపులేటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం...

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్గొండ టౌన్



జిల్లాలో గంజాయి, డ్రగ్స్ రవాణా ,వినియోగం మీద ఉక్కు పాదం మోపుతు నిఘా పెడుతూ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో విడుదల చేసిన గంజాయి, కల్తీ కల్లును నిర్మూలిద్దాం సమాజాన్ని కపాడుదాం అనే పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712671111 కి సమాచారం తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సిఐలు వెంకటయ్య,సైదులు, మహా లక్ష్మయ్య, ఏ.యస్.ఐ శ్రీనివాస్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే చర్యలు : ఎస్పీ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు ఇతర సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి ర్యాలీలు,సభలు సమావేశాలు నిర్వహించరాదని, ఎంసీసీ ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు సభలు,సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించేటప్పుడు ముందస్తు దరఖాస్తు పెట్టుకొని దరఖాస్తులో తేది ప్రారంభ, సమయం, స్థలం, రూట్, ముగింపు సమయం నోడల్ అధికారి అనుమతి పొందిన తరువాత అనుమతులో ఉన్న నిబంధనల ప్రకారం ర్యాలీలు నిర్వహించాలన్నారు. .ప్రభుత్వ స్థలాలు, విద్యాలయాలు, ప్రార్థన మందిరాలలో సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించ రాదన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

నిజాయితీ చాటుకున్న జర్నలిస్టులు

- దొరికిన చెక్కు బాధితునికి అందజేత
- అభినందించిన టూ టౌన్ సిఐ నాగర్జున

నవతెలంగాణ -మిర్యాలగూడ



దొరికిన చెక్కును బాధితునికి అందించి జర్నలిస్టులు నిజాయతీ చాటుకున్నారు. సోమవారం సాయంత్రం నార్కట్‌పల్లి అద్దంకి బైపాస్ రోడ్డులోని ఉషారాణి హోటల్ సమీపంలో 1.50 లక్షల రూపాయల విలువ చేసే సెల్ఫ్ చెక్కు నవతెలంగాణ రూరల్ రిపోర్టర్ బొమ్మగాని సురేష్ కు దొరికింది...ఆ చెక్కు సెల్ఫ్ గా ఉండటం...కనీసం అకౌంట్ పే లేకుండా కేవలం పేరు మీద చెక్కు ఉంది. ఆ చెక్కు వెనుకాల వేముల పల్లి మండలంలోని శెట్టిపాలెం లోని లక్ష్మీగణపతి రైస్ ఇండ్రస్ట్రీ అని స్టాంప్ ఉంది..ఈ విషయం నవ తెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఆయూబ్ కు సమాచారం ఇవ్వగా. సంబంధిత రైస్ ఇండ్రస్ట్రీ యజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు.వారి ద్వారా బాధితుని వివరాలు సేకరించారు. శ్రీ చెక్కు దారుడు త్రిపురారం మండలంలోని కంపాలపల్లి కి చెందిన పనస నాగరాజు గత నెల 26న లక్ష్మీగణపతి రైస్ మిల్లులో 74 క్వింటాళ్ల ధాన్యం అమ్మగా ఈనెల ఒకటో తేదీన సోమవారం ఆయన పేరు మీదన రైస్ మిల్ యాజమాన్యం చెక్కు జారీ చేసింది. చెక్కు తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో జారి పడిపోవడంతో రిపోర్టర్ బొమ్మగాని సురేష్ కు దొరికింది. బాధితుని వివరాలను సేకరించి, సమాచారం ఇచ్చి మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ పి. నాగర్జున ఆధ్వర్యంలో బాధితునికి చెక్కు అందజేశారు. దొరికిన చెక్కును నిజాయితీగా బాధితులకు అందజేసిన రిపోర్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే కరువు

- అన్నదాతకు అండగా బీఆర్ఎస్ ఉద్యమ బాట
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లబోతు భాస్కర రావు, చిరుమర్తి లింగయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపుమేరకు రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డీఆర్ఓ రాజ్యలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఎవరు కూడా అందుబాటులో లేకపోవడంతో మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తేవడానికి తాము కలెక్టరేట్ కు వస్తే తమను కలవకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో కూడా ఇదే విధంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రజా సేవకులైన అధికారులు ప్రజల తరపున ఎవరు వచ్చినా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. డీఆర్ఓ ను కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దున్నపోతుపై వర్షంలా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే నీరు, విద్యుత్ నిర్వహణలో రైతులు ఆగమైతున్నారని విమర్శించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ నాయకులను గుంజుకునే శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. నీళ్లున్నా, రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు రామచంద్రు నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్ లు నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ ,తిప్పర్తి ,కనగల్ మండలాల అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదవ్, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి,మెరుగు గోపి, నల్గొండ మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్,జి.జంగయ్య, నాగరాజు, విద్యార్థి నాయకుడు నాగార్జున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | ఏప్రిల్ 03. 2024 | www.navatelangana.com

పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పశువులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన మండలపరిధిలో రామాపురం క్రాస్‌రోడ్‌లో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై అనిల్‌రెడ్డి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ జంక్షన్ నుండి హైదరాబాద్‌కు 19 పశువులను వాహనంలో తరలిస్తున్న క్రమంలో మండ పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసు కున్నారు.మహమ్మద్ తాజు ద్దీన్, ఎండి ఆరిఫ్‌ఖాన్‌లపై కేసు నమోదు చేశారు.పట్టుకున్న పశువులను పోలీసులు గోశాలకు తరలించారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను తనిఖీ చేసిన డీఆర్డీఏ పీడీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మహ్మదాపురం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం డీఆర్డీఏ పీడీ మధుసూధన్ రాజు తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.రైతులతో మాట్లాడుతూ పండించిన వరి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులందరూ విక్రయించాలని, దళారులను నమ్మి మోస పోవద్దన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు రూపంలో రైతులను మోసం చేయొద్దన్నారు. అధికారులు రైతులపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్‌నాయక్, సీసీ చెన్నయ్య, వీఓఏ విజయ, నిర్వాహకులు నీరజ, ఇందిరమ్మ, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకొని కార్మికులు చైతన్యవంతంగా ఓటుహక్కును ఉపయోగించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ కార్మికవర్గాలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు.గుజరాత్ మిత్రులైన అధాని, అంబానీ లకు కారుచౌకగా అమ్మేశారని విమర్శించారు.ఆయిల్, గ్యాస్,పెట్రోలియం, రైల్వే, బొగ్గు గనులు,విమానయానం లాంటి ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారని వాపోయారు.రాజ్యాంగసంస్థలను ధ్వంసం చేస్తూ, మత ప్రాతిపదికన చీల్చి మత ఘర్షణలను పెంచుతుందన్నారు.మూడోసారి అధికారంలోకి రావడానికి రామమందిరం నిర్మాణం పేరుతో హిందూ మతం ప్రచారం చేసి ఓట్లు దండు కోవడానికి మోడీ కుట్రలు చేస్తున్నారన్నారు.బీజేపీ 370 సీట్లు గెలుస్తామని మైండ్ గేమ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.వాస్తవానికి బీజేపీ ఉత్తర భారత్‌లో తన పట్టు కోల్పోతుందని,ఈ పరిస్థితుల్లోనే అక్షింతలు ఇంటింటికి పంచి సెంటుమెంట్ తెచ్చారని విమర్శించారు.అందుకే రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకుంటే తప్ప దేశ ప్రజలకు రక్షణ లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ టీచర్స్,ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలన్నారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు , చెరుకు యాకలక్ష్మీ, ఎలక సోమన్న పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని 365 జాతీయ రహదారి పక్కన గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్థంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఎంపీపీ పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడారు.తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు, జాగీర్దారుల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను, దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాపన్న అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య,గౌడసంఘం నాయకులు గడ్డం ఉప్పలయ్య, పులుసు ఉప్పలయ్య తీగల వెంకన్న,తొట్ల సుధాకర్ గౌడ్,పులుసు వెంకట నారాయణగౌడ్,గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గోపగాని వెంకన్నగౌడ్,తొట్ల రిషిగౌడ్,పాలకుర్తి వీరయ్య, చిర్ర నరేష్,పోడేటి లతీఫ్‌గౌడ్ పాల్గొన్నారు.


తుంగతుర్తిలో..

కోదాడరూరల్ : గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కొండ సైదయ్యగౌడ్,ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు, గౌడసంఘం సంఘం నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు.వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదురుగా. సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఉయ్యాల నర్సయ్యగౌడ్,మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్లు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, సంపేట ఉపేందర్‌గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మరికంటి లక్ష్మణ్‌గౌడ్, మొలుగురు నాగరాజు, మేకపోతుల సత్యనారాయణగౌడ్, పుట్ట వెంకటేష్‌గౌడ్,కౌన్సిలర్ అపర్ణ వెంకటగౌడ్, జర్నలిస్ట్ బండి శ్రీనివాస్‌గౌడ్, కేశగాని రమేష్‌గౌడ్, సంపేటనరేష్‌గౌడ్, మండవ నర్సింహారావుగౌడ్, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని అసంక్రమిత వ్యాధుల నివారణా అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వైద్య,ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్),



డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు.సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమేన్నారు.వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని, వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కోరారు.లేతవర్ణం, తేలికైన, కాటన్ దుస్తులు ధరించాలని , రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్ళు త్రాగాలని పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం అవసరమని , శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలని భోజనం మితంగా చేయాలని, ఎండవేళ ఇంటి పట్టునే ఉండండని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి వంటివి తీసుకొని వెళ్ళాలన్నారు. రోడ్ల మీద చల్లని, రంగు పానీయాలు తాగరాదని, రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదని మాంసాహారం తగ్గించాలి, మద్యం సేవించరాదని, ఎండవేళల్లో శరీరంపై భారం పడు శ్రమగల పనులు చేయరాదని, నలుపు దుస్తులు, మందంగా వున్న దుస్తులు ధరించరాదని కోరారు.

వడదెబ్బ తగిలితే....

ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వచ్చినవారికి ప్రథమ చికిత్స వెంటనే చేయాలని, దగ్గరిలోని ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలని, ఫ్యాను గాలి, చల్లని గాలి తగిలేలా ఉంచాలన్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూగోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) తాగించవచ్చన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదని తెలిపారు.వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయకుమార్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు రూ.25 వేల నష్టపరిహారం, రూ.500 బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులను ఆదుకోని ధాన్యానికి రూ.500 బోనస్, రైతుభరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపుమేరకు రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నేతలు నీరు, విద్యుత్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు.సర్కార్ అలసత్వం వల్ల జిల్లా లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్,ఎంపీపీలు నెమ్మాదిభిక్షం, మర్ల చంద్రారెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, సింగిల్



విండో చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్ , తూడి నర్సింహారావు, బత్తుల ప్రసాద్, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, యాదగిరిముదిరాజ్, ఎలక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని మోసం చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

రైతులకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ సూర్యాపేట మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రకృతితో వచ్చిన కరువు కాదని కాంగ్రెస్ అవగాహన లోపంతో తెచ్చిన కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను అబాసుపాలు చేసేందుకు,



రైతులకు నీరివ్వకుండా పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, నాయకులు మాలి అనంతరెడ్డి, నగిరే సుదర్శన్, పుట్ట పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-నూతనకల్

వేసవిలో ప్రజలంతా వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్త వహించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్యకేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్యమహిళా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో సంభవించే వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఎక్కువగా ద్రవపదార్థాలు సేవించాలని, పలుచని కాటన్‌దుస్తులు ధరించాలని, ఎక్కువ నీటిని సేవించాలన్నారు.పరిశుభ్రమైన భోజనం చేయాలని,రెండు పూటల స్నానం చేస్తూ ఎండలో ఎక్కువగా బయటకి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు.అనంతరం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో నిర్వహించాల్సిన పరీక్షల గురించి తెలియజేశారు.రికార్డులను పరిశీలించి చూశారు. అనంతరం ఆశా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, పీహెచ్ఎన్ తారమ్మ, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, సిస్టర్స్, మెయిల్ స్టాఫ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టుల ద్వారా చెరువుల నింపాలి

నవతెలంగాణ-మునగాల

సాగర్ ఎడమ కాల్వపై వున్న ఎత్తిపోతల పథకాల ద్వారా గ్రామాల్లోని చెరువులను నింపాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం కొక్కిరేణి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ నీటి ద్వారా చెరువులు, కుంటలు నింపాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులతో చెరువు ల్లో కుంటల్లో నీళ్లు లేక భూగర్భ జలా లు అడుగంటి పోయాయని గుర్తుచేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు



పడుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, మాజీ ఉపసర్పంచ్ రావుల పెంట బ్రహ్మం, ములకలపల్లి సైదులు, నాగరాజు, ప్రసాద్, ముంత రాములు, మామిడిలింగయ్య,అంజయ్య, పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరిలో మంగళవారం ఆరోగ్యసిబ్బందికి, ఆశా కార్యకర్తలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడారు.వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో హోల్డర్స్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, పల్లె దవాఖాన డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదుపాఠశాలలో అమ్మఆదర్శ ఆధ్వర్యంలో పనులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ఐదు పాఠశాలల్లో అమ్మ ఆదర్శకమిటీల ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలుగా గుర్తించి, ఏప్రిల్ 15లోగా ఐదు పాఠశాలలలో మౌలికవసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణము అన్ని వసతులు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు తయారుచేసి పనులు ప్రారంభించాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు.మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సంఘబంధం అధ్యక్షురాల్లకు మంగళవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు.మండలంలో ఎంపికైన 32 పాఠశాలల్లో మొదటి విడతగా ఐదు పాఠశాలలలో మొదటి విడతగా అన్ని వసతులు కల్పించే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంఈఓ నకిరేకంటి రవి, పీఆర్ఏఈ కిరణ్‌కుమార్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీఎం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వేసవిలో నీటి కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాములు అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో వేసవిలో నీటిఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యదర్శులతో చర్చించారు.గ్రామాల్లో తాగునీటి సమస్య గురించి ఆరా తీసి, అన్ని గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.పాడైపోయిన చేతిపంపులు బాగు చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు,ఎస్‌ఐ పెరిక రవీందర్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాస్, డీటీ లాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ తక్షణమే అమలు చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేస్తూ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుబంధు హామీ పూర్తిగా అమలు చేయకపోగా నిబంధనలను మార్చుతున్నామంటూ రోజుకో కబురుతో రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. రుణాలను చెల్లించాలంటూ బ్యాంకు అధికారులు తాఖీదులు పంపుతున్నారని, ప్రభుత్వమేమో రైతు రుణమాఫీ గురించి స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు.సోమవారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, ప్రకటించిన రూ.500 బోనస్ గురించి ప్రస్తావించక పోవడం రైతాంగాన్ని మోసగించడమేనన్నారు.

పాఠశాలలో టాయిలెట్స్, బాత్రూం ఏర్పాటుకు కృషి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్ బాత్‌రూమ్ నూతనంగా పిల్లలు ఇబ్బంది పడకుండా శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన దశరథ రామయ్య శర్మ రూ.4 లక్షల వ్యయంతో సొంత ఖర్చులతో ఏర్పాటుకు దాతగా ముందుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల ఎంఈఓ బాలునాయక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైస్కూల్ పూర్వపు విద్యార్థి (1965-1966 బ్యాచ్) దశరథ రామయ్యశర్మ విద్యనభ్యసించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పూర్వపు విద్యార్థులు కుంభం రామ్మూర్తి, గొల్లబోయిన అక్కులు, దాసరి సోమయ్య,నర్సింగకృష్ణమూర్తి,నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, కూర శంకర్ తదితరులు పాల్గొన్నారు

శిక్షణా తరగతులకు హాజరుకాని వారిపై చర్యలు తప్పవు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికలు 2024 నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా పీఓ, ఏపీఓలకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా మొత్తం 2832 మందికి గాను 2719 మంది హాజరు కాగా మిగిలిన 113 మంది శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరయ్యారని కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాలవారీగా సూర్యాపేట లో 65 మంది, కోదాడ 15, హుజుర్‌నగర్ 23, తుంగతుర్తి 10 మంది మొత్తం 113 గైర్హాజరయ్యారని తెలిపారు. గైర్హాజరైన పీఓ,ఏపీఓలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10.00 గంటలకు ఎన్నికల నిర్వహణపై మరో అవకాశంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణకు బుధవారం కూడా హాజరు కానీ



యెడల షోకాజ్ నోటీస్‌తో పాటు ఆర్పీ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు.భాద్యతయుతంగా విధులు నిర్వహిం చాలన్నారు. జిలాలోని ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ కేంద్రాలను పరిశీలించడానికి అలాగే వాస్తవ పరిస్థితిని జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక అందజేసేందుకు ముగ్గురు జిల్లా స్థాయి అధికారులు నియమించామన్నారు. కేంద్రాల్లో ఏమైనా లోపాలను గుర్తిస్తే అక్కడే ఆ కేంద్రంలో ఉన్న బృంద ప్రతినిధికి నివృత్తికి తెలియజేస్తామన్నారు.అదేవిధంగా నియమించిన అధికారులు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి నివేదికలను అదనపు కలెక్టర్, ఆర్డీవో, డీఎస్పీలకు అందజేయాలని, అలాగే మూడువిడతలలో పనిచేస్తున్న అధికారులు ఎవరైనా హాజరుకాకపోయినా,సరైనరీతిలో తనిఖీలు చేపట్టక పోయినా ఎన్నికల చట్టంప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్షయ రోగులను గుర్తించాలి

నవతెలంగాణ-మోతె


ఆశా కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ క్షయ రోగులను గుర్తించాలని వైద్య అధికారి నాగరాజు అన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ఆశా డే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు ఆరోగ్యపరంగా పొంచి ఉన్న ప్రమాదాలను పసిగట్టాలన్నారు. పల్లెల్లో ప్రజలు ఎండల్లో పర్యటించకుండా తగిన సలహాలు, సూచనలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్‌నాయక్, ఆరోగ్య సిబ్బంది, టి.సీతారాములు, కళమ్మ సీత పాల్గొన్నారు

ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-తుంగతుర్తి

సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నిర్వహణపై ప్రిసీడింగ్ ఆఫీసర్లు,సహాయ ప్రిసిడింగ్ ఆఫీసర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ బీఎస్.లత అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా పీఓలు,ఏపీఓలకు నిర్వహించిన రెండోరోజు శిక్షణాకార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ముఖ్యంగా మాక్‌పోల్ నిర్వహణ,కంట్రోల్ యూనిట్,. వీవీప్యాట్‌ల ఉపయోగంతో పాటు ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని పోలింగ్ బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు .పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరిగేందుకు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ఈ శిక్షణను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం రూపొందించిన మార్గదర్శకాలు నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని కోరారు.అనంతరం ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి విధులపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రమణారెడ్డి,అమీన్‌సింగ్, డిప్యూటీ తహసీల్దార్లు, అధికారులు పీఓలు,ఏపీఓలు పాల్గొన్నారు.



నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వస్వభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరై గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియ్యాల వెంకటనర్సయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకం చదువు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి క్లాస్ నుండి పుస్తక పఠనం స్పష్టంగా చదివిన విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షాప్యాడ్‌లను అందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు గోనే రామారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు వి, పాల్గొన్నారు.

రైతుల నమ్మకం ఎఫ్ఎంసీ ఉత్పత్తులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తరతరాలుగా రైతుల పంటలకు మేలు చేసేలా ఎన్నో రకాల ఎరువుమందులను అందజేస్తూ ఎఫ్ఎంసీ వారి నమ్మకాన్ని చూరగొన్నదని ఎఫ్ఎంసీ ఆసియా ప్రాసిఫిక్ ప్రెసిడెంట్ తోట ప్రమోద్ అన్నారు.ఎఫ్ఎంసీ డీలర్ మిర్యాల రామ్మూర్తి, నాగరాజుల ఆహ్వానం మేరకు మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.పెస్టిసైడ్స్ కంపెనీలో టాప్ కంపెనీగా ఎఫ్ఎంసీ ఉన్నదన్నారు. రైతులు పండించే వరి ఇతర పంటలకు మేలు చేసేలా ఎన్నో రకాల ఉత్పత్తులు ఎఫ్ఎంసీలో ఉన్నాయన్నారు.రైతులకు మంచి ప్రొడక్ట్స్ అందించేందుకు



లాడింగ్ రీసెర్చ్ డెవలప్మెంట్‌సెంటర్‌లో సంవత్సరానికి రూ.2500 కోట్లు వెచ్చించి పరిశోధనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎఫ్ఎంసీ వ్యాపారకేంద్రాల్లో ఇండియా మొదటిదని సౌత్‌ఇండియాలో తెలంగాణకు ప్రత్యేకస్థానం ఉందన్నారు. పాడిపంటలతో పాటు కూరగాయలు, కాటన్ పంటలలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తమ రీసెర్చ్ ద్వారా వాళ్లకు సహాయపడే ఉత్పత్తులు అందజేయడం జరుగు తుందన్నారు. ప్రపంచంలో టాప్‌త్రీ వ్యాపార సంస్థల్లో ఎఫ్ఎంసీఉంటుందని రైతులకు మంచి ఉత్పాదనలు అంది ంచడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఎఫ్ఎంసీ ప్రొడక్ట్స్‌తో పంటకు వచ్చే చీడపీడలకు మాత్రమే హాని కలుగుతుంది తప్ప పశుపక్షాదులకు కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసీ కార్పొరేషన్ ఇండియా ప్రెసిడెంట్ అన్నవరపు రవి, మార్కెటింగ్ అధికారులు రత్నాకర్‌రెడ్డి,చంద్రశేఖర్, ఎఫ్ఎంసీ డీలర్లు మిరియాల రామ్మూర్తి, మిరియాల నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ని మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బహుజన సమాజ్ పార్టీ నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిన సందర్బంగా రాష్ట్ర నాయకులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు శంకరన్న రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినందుకు అభినందించారు. ప్రస్తుత ఇంఛార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బరిగెల అశోక్ మహిళా నాయకురాలు రాణి, గండు నాగేంద్ర బాబు, గడ్డం కృష్ణ, చిలకరాజు శివ, ఊదరి అంజన్, గడ్డం ముత్యాలు, మహేందర్, సోషల్ మీడియా ఇంఛార్జి ఏర్పుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు

ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరికి చెందిన జర్నలిస్ట్ షేక్ అమిత్ పుష్పగుచ్చంతో సన్మానించారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఉచిత వైద్యం పొందే విధంగా కృషి చేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు పొందిన వారికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.10 లక్షలు సబ్సిడీతో కూడిన రుణం అందే విధంగా కృషి చేయాలన్నారు.



ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరి

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వచ్చే మే 13వ తేదీ పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే. జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్వీప్ ఓటరు అవగాహనా ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సంబంధించి ఏప్రిల్ 18న నోటిఫికేషన్, మే 13 న పోలింగ్, జూన్ 4న ఫలితాలు ప్రకటించబడుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేకమైన ఓటింగ్ ఏర్పాట్లు



ఉంటాయని, వారు కూడా ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని కోరారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు హక్కు లేని వారు ఫారం -6 ద్వారా వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు ఎన్నికల సంఘం ఎన్నో ఏర్పాట్లు చేసిందని, అందులో భాగంగా "సి" విజిల్ యాప్ ద్వారా ఎన్నికల నిబంధనల అతిక్రమణ పట్ల వచ్చే ఫిర్యాదులను 90 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని, అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ... ఓటు ప్రాధాన్యత, నైతిక ఓటింగ్ పట్ల అవగాహన కోసం 2 కే రన్ ప్రారంభించినట్లు తెలియచేస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎన్నికల ప్రాధాన్యాన్ని నిలబెడతామని, ప్రతి ఒక్కరం ఓటింగులో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎం.ఏ. క్రిష్టన్, జిల్లా పరిషత్ సిఈఓ. శోభారాణి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

12, 13న ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలు

జిల్లా కార్యదర్శి వనం రాజు



నవతెలంగాణ-భువనగిరి

ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగవ మహాసభలు భువనగిరి పట్టణంలో నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు తెలిపారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి మండల మహాసభ కుక్కుట్ల శివాని అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఫెలోషిప్ వెంటనే విడుదల చేయాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలను ఓడించాలన్నారు. విద్య అనేది అంగట్లో సరుకుగా మారిందన్నారు. పెండింగ్లో ఉన్న రూ. 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, పెంచిన మెస్ కాస్మోటీ ఛార్జ్ లను వెంటనే అమలు చేయాలన్నారు. అద్దె భవనంలో ఉన్న హాస్టల్ లను సొంత బిల్డింగ్స్ ఏర్పాటు చేసి నూతన గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా విద్యార్థులకు సన్నగా చేయడం కోసం ఈ మహాసభలు ఎంతో తోడ్పడతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, నాయకులు అన్నంపట్ల రమణ, కుకుట్ల శివాని, మోటే శంకర్, సల్మాన్ ముద్దం నాగరాజు, ముద్దం మహేష్, జన నితిన్, హరిగే మని, వంశీ, పాల్గొన్నారు.



ఎంపీటీసీ మర్రి వసంతకు సన్మానం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్న పుట్టపాక ఎంపిటిసి మర్రి వసంతనర్సిరెడ్డినీ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ అభినందించింది. ఏప్రిల్ 1న ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై నిర్వహించిన అవిశ్వాస సమావేశంలో తటస్థంగా ఉండాలని పార్టీ నిర్ణయించిన సంగతి పాఠకులకు విధితమే. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఎంపీటీసీ మర్రి వసంత ప్రలోభాలకు లొంగకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నందుకు సిపిఐ (ఎం) నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సన్మానించింది. మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రెండు జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండి జహంగీర్ శాలువా కప్పి సన్మానించారు. ప్రస్తుత రాజకీయాలలో పదవే పరమావధిగా భావిస్తున్న తరుణంలో ఎంపిపి పదవితో పాటు అనేక ప్రలోబాలను తిప్పికొట్టి, తీవ్ర ఒత్తిడులను ధైర్యంగా ఎదుర్కొని నిలిచారు. ఇందులో మర్రి వసంతనర్సిరెడ్డితో పాటు వారి కుటుంబం పాత్ర కూడా చాలా గొప్పది. పార్టీ నిర్ణయానికి కట్టుబడి, నిక్కచ్చిగా నిలబడి మర్రి నర్సిరెడ్డి వారసత్వానికి కొనసాగింపుగా, ఎర్రజెండా పట్ల నిబద్ధతను చాటిన, ఎంపీటీసీ మర్రి వసంతా నర్సిరెడ్డి సిపిఎం అభివందనలు తెలిపారు.



ఇఫ్తార్ విందులో ..సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసన ఇఫ్తార్ విందులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్, కల్లూరి మల్లేష్ జిల్లా నాయకులు బొలగాని జయరాములు గౌడ్, రచ్చ గోవర్ధన్ మండల కార్యదర్శి వేముల బిక్షం పట్టణ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య మైనార్టీ సోదరులు ఎండి ఉస్మాన్ ఎండి కరీం ఎండి హైమద్ ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల బైక్ స్టిక్కర్ విడుదల

నవతెలంగాణ-భువనగిరి

మహనీయులు బాబు జగ్జీవన్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఈనెల 5వ తేది నుండి 14వ తేదీ వరకు జరిగే ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద భీమ్ యాత్ర బైక్ స్టిక్కర్‌ని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్యలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ నల్లమాస వెంకటేష్, సురపంగ శివలింగం నాగారం శంకర్ కర్తల శ్రీనివాస్, బర్రె నరేష్ చిలువేరు రమేష్, కుతాడి సురేష్, వనం రాజు, అన్నంపట్ల కృష్ణ, దర్గాయి దేవేందర్ గ్యాస్ చిన్న సిరిపంగా సుభాష్, శివశంకర్, అందే శివ, భానోతు భాస్కర్ నాయక్, బోట్ల రమేష్, కర్నాల రమేష్ దుబ్బ రామకృష్ణ, కంచనపల్లి నర్సింగరావు, బాసాని మహేందర్, వద్దిగల దాసు, పల్లెర్ల రాజు, బర్రె నగేష్, దర్గాయి గణేష్, ఎం డి. కరీం పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిలో స్వర్ణగిరి మానేపల్లి హిల్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం స్వర్ణగిరి ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నూతనంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 100 మంది ఆటో డ్రైవర్లు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్బంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ వారిని సాధారణంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విదంగా ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తారాల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గోపరాజు గణేష్, బింగి సురేష్, ప్రధాన కార్యదర్శిగా మర్రి శివ, సహాయ కార్యదర్శులుగా మాటూరి దుర్గ, బోడ స్వామి. కోశాధికారిగా ఎడ్ల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండీ ఇమ్రాన్, గౌరవ సలహా దారులుగా సామల శోభన్ బాబు, గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్. గౌరవ అధ్యక్షులుగా గొర్ల లక్ష్మణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

5న సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గం సమావేశం

- విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు
- సీపీఐ నుండి సీపీఐ(ఎం)లో చేరిన వడ్డేపల్లి యాదగిరి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఏప్రిల్ 5వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్‌హాల్లో భువనగిరి పార్లమెంటు యోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్ గెలుపు కోసం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గం సమావేశంలో పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చినారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతము అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటే ప్రశ్నించే గొంతు పోరాడే నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి యండి.జహంగీర్‌ను గెలిపించాలని నర్సింహ్మ పిలుపు ఇచ్చారు. భువనగిరిలో జరుగు నియోజకవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి పార్లమెంటు అభ్యర్థి యండి.జహంగీర్‌లు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరు బిక్షపతి, సిలువేరులాలయ, పట్టణ కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, బుగ్గ లక్ష్మయ్య, శాఖ కార్యదర్శులు వారాల మల్లారెడ్డి, నాయకులు గూడూరు కృష్ణ రెడ్డి, బోయపల్లి పురుషోత్తమ రెడ్డి, బొల్లి సుగుణమ్మ, నెలకంటి నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా భూదాన్ పోచంపల్లి పట్టణ నాయకులు వడ్డేపల్లి యాదగిరి సిపిఎంలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి ఆహ్వానించినారు.

పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి



- కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరి

పూర్తి అవగాహనతో పోలింగ్ విధులను పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానం, ఈవీఎం యంత్రాల పనితీరుపై జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి మెటీరియల్ మీకు అందించడం జరిగిందన్నారు పోలింగ్ రోజు నిర్వహించే విధులు, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ ఏ.ఓ. జగన్మోహన్ ప్రసాద్, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాలుగవ మండల మహాసభలను స్థానిక ఎస్సీ హాస్టల్లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా విద్యను కాషాయీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యార్థులను చదువులకు దూరం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 12,13 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మోత్కూర్ మండల అధ్యక్షునిగా వంశీకృష్ణ, కార్యదర్శిగా ఇంజ ప్రశాంత్‌ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, సహాయవకార్యదర్శి మడికంటి అనిల్, సంపత్, విష్ణు పాల్గొన్నారు.

ప్రజా నాయకున్ని గెలిపించండి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలెగాని జయ రాములు గౌడ్



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే ప్రజానాయకుడు భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాపక్షంగా నిస్వార్థంగా నిలిచి, అనేక ప్రజా ఉద్యమాలను చేపట్టి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండి పోరాడిన వ్యక్తి ఎండి జహంగీర్ అని అన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనించి ఐదు సంవత్సరాలకు మన దిశ భవిష్యత్తును నిర్ణయించే ఓటును ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య మండల నాయకులు ఏపూరి బుగ్గ రాములు, భాష బోయిన రాములు, నాయిని కృష్ణారెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



నిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దలు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని మంగళవారం చౌటుప్పల్‌లో జరిగిన మునుగోడు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డికి యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లా నాయకులు దోనూరు నర్సిరెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్బంగా పెద్దులు మాట్లాడుతూ ఆర్థిక వెసులుబాటు కలిగిన ప్రతి కార్యకర్త అభ్యర్థికి ఎన్నికల ఖర్చు కోసం ఆర్థిక సాయం అందజేయాలన్నారు. పార్టీ కుటుంబాల నుంచి ఓట్లు చీలకుండా పార్టీ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చామలను కలిసిన నాయకులు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు హిరకర్ శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్బంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెల్పించుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, ఆలేరు ఎంపీటీసీ.అరె ప్రశాంత్ గౌడ్, సిద్దులు. బాలయ్య, సిద్దులు, కరీం. మనహర్, నర్సింహా యాదవ్, సాయి, పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

మంగళవారం భువనగిరి పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా నాయకులు అబ్బన్న, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీను, కార్యాలయ కార్యదర్శి ఉడత భాస్కర్, పాదరాజు ఉమా, శంకర్రావు, చొక్కా రెడ్డి, ఓబీసీ


భువనగిరిలో..

మోర్చా కార్యదర్శి కూరపాటి శ్రావణ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పక్కిరి రాజేందర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం పాల్గొన్నారు.

మంగళవారం స్థానిక భువనగిరి కోట వద్ద నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్బంగా జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, పాపన్న యువసేన జాతీయ కన్వీనర్ పరిటాల రవి గౌడ్‌లు మాట్లాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజ్, గోపరాజు వెంకటేష్, మధు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్,ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్ నాయకులు దంతూరి వెంకటేశ్వర్లు గౌడ్, పరకాల వెంకటయ్య గౌడ్, లోడి శంకర్ గౌడ్ , పంజాల కృష్ణమూర్తి గౌడ్, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడారు. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తిని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు భీమ గాని గోపాల్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర సభ్యుడు మహేందర్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జూకంటి ప్రవీణ్, గోపగాని యాదగిరి గౌడ్, ఐలమ్మ రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల అధ్యక్షుడు బొంగో నీ ఉప్పలయ్య గౌడ్ , సంధిల రామచంద్ర గౌడ్, పురుషోత్తం గౌడ్ వెంకటేష్ గౌడ్ కొక్కొండ సిద్దులు గౌడ్ , దూసరి అంజయ్య గౌడ్, నరిశెట్టి కనకయ్య బత్తిని బలరాం గౌడ్, గోలన స్వామి తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్: కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌కు ఐదువేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కల్లుగీత కార్మికసంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య డిమాండ్‌చేశారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 314వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మండల అధ్యక్షులు మారగోని అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఉష్కాగుల శ్రీనివాస్, చింతకింది అంజయ్యగౌడ్, బత్తుల దాసు, రమేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎల్లగిరి గ్రామంలో మేలభావి దగ్గర శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్, కార్యదర్శి జంగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకంఠమహేశ్వర గౌడ సంఘం సభ్యులు దేవేందర్ గౌడ్, దయాకర్, చిన్న అంజయ్య,పెద్ద అంజయ్య శంకరయ్య, వెంకటేశం,ఆర్టీసీ


చౌటుప్పల్‌లో..

సత్యనారాయణ, బ్యాంక్ సత్యనారాయణ, నరసింహ, పాలెం భాషయ్య, సత్యనారాయణ, పల్సం అంజయ్య కొమగోని శీను, తెలుగు అంజయ్య, బైరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు

వలిగొండ రూరల్: మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిక్షపతి గౌడ్, దంతురి దుర్గయ్య గౌడ్, బిజెపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్, కాటం గణేష్ గౌడ్ బాలగోని మల్లయ్య గౌడ్, దంతూరి యాదయ్య గౌడ్, గోద అచ్చయ్య గౌడ్, బాలగోని బిక్షపతి గౌడ్, దంతూరి శంకరయ్య గౌడ్, బాలగోని మధు గౌడ్, దంతూరి పరమేష్ గౌడ్, బోడిగే యాదయ్య గౌడ్, బొదిగే కృష్ణ స్వామి గౌడ్, దంతూరి నాగేష్ గౌడ్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: కార్మికుల రాజ్యం వచ్చినప్పుడే పాపన్నకు నిజమైన నివాళి అని కేజీ కేఎస్ రాష్ట్ర నాయకులు ధూపటి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, బాగయ్య మల్లేష్, మొరిగాడి అశోక్, మొరిగాడి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలో మంగళవారం సర్వాయి పాపన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావుండ్లపల్లి బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కునూరు మల్లేశం, మండల నాయకులు సుర్వి హరిబాబు, గీత పనివారాల నాయకులు బాలగోని మల్లయ్య, మండల అధ్యక్షుడు గంగాపురం వెంకటయ్య, న్యాయవాది కునూరు శ్రీనివాసు, మునుకుంట్ల లేనిన్, కూనూరు కృష్ణయ్య, గంగపురం యాదయ్య, నోముల వెంకటేశం, వీరమల్ల లక్ష్మీనారాయణ, బైరు రమేష్, కునూరు ఆంజనేయులు, గుండు లింగయ్య, బోయపల్లి రామలింగయ్య, కునూరు సాయి, బాలగోని నరసింహ, ఎర్ర మహాలింగం, బత్తిని రాజు గౌడ్, గంగాపురం సైదులు, సుర్వి కృష్ణ, పోలగోని నరసింహ, అంతటి మల్లేశం, గంగాపురం చిన్నయాదయ్య, సత్తయ్య మల్లేశం, రామలింగయ్య పాల్గొన్నారు.

అలాగే సామాజిక కార్యకర్త వేముల సైదులు ఆధ్వర్యంలో మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లేష్, ఈదులకంటి గణేష్, చింతల నరేందర్, కన్నెబోయిన యాదయ్య, మల్లేష్, వేముల సుధాకర్, శివరాం పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ గౌడ సొసైటీ అధ్యక్షులు పూజారి సైదులు, బీసీ రిజర్వేషన్ సొసైటీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ అనంతుల దేవాంజిగౌడ్, గడ్డం శ్రీహరి, పూజారి యాదగిరి, పూజారి సైదులు, బాలెంల అరవింద్, వెంకన్న, యాదగిరి, మత్స్యగిరి, మల్లికార్జున్, బి నరేష్, మధు పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 03 . 2024 | www.navatelangana.com

స్ట్రింగర్ ఎంప్లాయిమెంట్ కోసం దరఖాస్తులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ లోని అన్ని జిల్లాల్లోనూ స్ట్రింగర్ల ఎంప్యానెల్మెంట్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దూరదర్శన్ కేంద్రం, ప్రాంతీయ వార్తా విభాగం హైదరబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ గొలికర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు, అనుభవం, దరఖాస్తు ప్రోఫార్మ, దరఖాస్తు రుసుం, తదితర వివరాల కోసం గత ఫిబ్రవరి 27 న ఇచ్చిన నోటిఫికేషన్ www.prasarbharati.gov.in/pbvacancies ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 30 వరకు పొడిగించబడిందని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తును డిమాండ్ డ్రాఫ్ట్, అనుబంధ పత్రాలతో జతపరిచి సూచించిన తేదీలోగా పంపాలని తెలిపారు.

నగదు స్వాధీనం

చిట్యాల టౌన్:పార్లమెంటు జనరల్ ఎలక్షన్ లో భాగంగా మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద మంగళవారం పోలీసులు జరిపిన తనిఖీలలో ఎలాంటి ఆధారాలు లేకుండా వివిధ వ్యక్తుల నుండి రూ.239000 వేల నగదును స్వాధీనం చేసుకొని నల్గొండ కలెక్టరేట్ ఆఫీస్ కు పంపించినట్లు చిట్యాల ఎస్ఐ సైదా బాబు ఒక ప్రకటనలో తెలిపారు .

నగదు పట్టివేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని నాగారం మధిర కమ్మగూడెం వద్ద మంగళవారం స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెంకు చెందిన గరుదాసు శివకుమార్ తన మోటారు సైకిల్‌పై ఎలాంటి ఆధారాలు లేని నగదు 5,04,569 రూపాయలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పై అధికారుల ఆదేశాల మేరకు భువనగిరిలో ట్రెజరీలో జమ చేయనున్నట్లు ఎస్సై మహేందర్‌లాల్ తెలిపారు

ఉపాధి హామీలో అక్రమాలు

- గాయంవారి గూడెం, వల్లభాపురంతో పాటు పలు గ్రామాల్లో వెలుగులోకొచ్చిన అక్రమాలు
- పట్టించుకోని అధికారులు
- ముందుగా హాజరు నమోదు చేయడం
- పేమెంట్ రాగానే సగం వసూలు చేసుకోవడం పరిపాటుగా మారింది
- టీఏలకు, పై అధికారులకు సైతం మామూళ్లు



నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయి.ఉపాధి హామీ చట్టానిక వచ్చే కూలీలు కొందరైతే వారి ఇష్టానుసారంగా రాని వారికి కూడా హాజరు నమోదు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు.ప్రతిరోజు గ్రామాల్లో ఉపాధి హామీ పని చేసే సమయంలో కూలీలు ఎందరు ఉన్నారు ..ఏం పని చేస్తున్నారని మస్టర్ రోల్‌లో ఆ శాఖ కు సంబంధించిన ఆన్లైన్లో రెండు ఫొటోలను జతపరచాల్సి ఉంటుంది.కానీ వారి ఇష్టానుసారంగా ఫొటోలను తీసి ఎలా పడితే అలా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి రాని వారికి కూడా హాజరు లేస్తూ డబ్బులు దండుకుంటున్నారు.ముందుగా హాజరు వేయడం తర్వాత వారికి పేమెంట్ రాగానే అందులో సగం నగదు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ఫొటో తీసిన మేటు పంచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.మండలంలో పలు గ్రామాల్లో విపరీతంగా అక్రమాలు జరుగుతుండగా గాయవారిగూడెం, వల్లభాపురం,తో పాటు పలు గ్రామాల్లో ఇంకా విపరీతంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి

మచ్చుకు కొన్ని....

మార్చి 30 వ తేదీన ఓ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనిలో పది మందికి గాను మస్టర్‌లో మొత్తం 10 మంది కూలీలు ఉండగా ముగ్గురికి హాజరు వేసి, అరచేతి ఫొటోను ఆ గ్రామానికి చెందిన మేట్ అప్‌లోడ్ చేశాడు.ఈ నెల 2వ తేదీ(మంగళవారం) నాడు 80 మందికి పైగా ఉన్న ఫొటోను అప్‌లోడ్ చేసి 8 మంది హాజరైనట్లు హాజరు నమోదు చేశాడు.ఇదే రోజు 4 గురు మాత్రమే కనబడుతున్న ఫొటోను అప్‌లోడ్ చేసి 6 గురికి హాజరు వేశారు.ఇదే గ్రామంలో గత కొన్ని రోజులుగా కూలీలకు సంబంధించిన అప్‌లోడ్ ఫొటోలను చూస్తే అక్రమాలు అద్దం ముందు చేస్తున్నట్లే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇదికాక గాయంవారిగూడెంలో ఇష్టానుసారంగా అంతకుమించి అన్నట్లు కూలీలు కొందరు హాజర్లు మరిన్ని అన్నట్లు ఫొటోలను అప్‌లోడ్ చేశారు.ఇక వల్లభాపురంలో అయితే ఈ నెల 2 వ తేదీన భూమిపై ఉన్న మట్టి ఫొటో దించి లేని వ్యక్తికి హాజరు వేశారు.ఇదొక్కటే కాదు చెప్పుకుంటూ పోతే కొండను తవ్వినట్లే ఉన్నాయి... వీరి అక్రమాలు.

రెండు ఫొటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉండగా...

ఉపాధి హామీ మస్టర్ల ఆన్లైన్‌లో రెండు ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సి ఉండగా కనీసం ఒక్క ఫొటో అయినా కూలీలను గుర్తుపట్టేలా దింపి అప్‌లోడ్ చేస్తారంటే అది లేదు చెట్టు దొరికితే చెట్టును పుట్ట దొరికితే పుట్టను దింపి అప్‌లోడ్ చేస్తూ అక్రమంగా హాజరు వేసి దొరికిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆన్‌లైన్‌లో ఫొటోలు సక్రమంగా పెట్టకపోతే పేమెంట్ నిలుపుదల చేస్తాం
ఎంపీడీఓ సంతోష్‌కుమార్

ఆన్‌లైన్‌లో ఫొటోలు సక్రమంగా పెట్టకపోతే పేమెంట్ నిలుపుదల చేస్తాం.

మహేశ్వర్ రెడ్డి మతిలేని మాటలు మానుకోలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ- యాదగిరి గుట్ట

బీజేపీ ఎంఎల్ మహేశ్వర్ రెడ్డి మతిలేని మాటలు మానుకోవాలని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన మంత్రుల పైన మాట్లాడే అర్హత మహేశ్వర్ రెడ్డికి లేదన్నారు. 40శాతం కమీషన్ల తీసుకున్న చరిత్ర బీజేపీ పార్టీదన్నారు. కర్ణాటకలో కమీషన్ల పర్సెంటేజ్ వల్ల బీజేపీ చిత్తుగా ఓడిపోయిందని విమర్శించారు. అవినీతిమంతులైన గాలి జనార్ధన్ రెడ్డి, యడ్యూరప్పను బిజెపిలోకి తిరిగి ఎలా తీసుకున్నారన్నారు. సీబీఐ, ఈడి ,ఐటి సంస్థలతో వ్యాపార కంపెనీలను బెదిరించి 6000 కోట్ల బాండ్లు బీజేపీ సేకరించిందని ఆరోపించారు.సేకరించిన బాండ్ల భాగోతాన్ని సుప్రీంకోర్టు బయట పెట్టిందన్నారు.ధరణిపై పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ మా నాయకులే అన్నారు.రాజకీయంగా ఉనికిని కాపాడుకోవాలని మహేశ్వర్ రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారన్నారు..రాజాసింగ్ ఏ పార్టీలో ఉన్నాడో మహేశ్వర్ రెడ్డి చెప్పాలని తెలిపారు.ధరణిపై ఆరుగురు సభ్యులతో కమిటీ వేసి ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తేవడానికి మా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. .కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలన చూసి గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులందరూ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు.మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన మంత్రులపై ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. ఈ సమావేశం లో మునిసిపల్ చైర్మేన్ ఎరుకల సుదా హేమేందర్ గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్, దుంబాల వెంకట్ రెడ్డి,ముఖ్యర్ల మల్లేష్ ,బందారపు బిక్షపతి,బిట్టు హరిష్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరుటౌను

మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ధాన్యం కొనగోలు కేంద్రాలను ఏడీఏ వెంకటేశ్వర రావు , మండల వ్యవసాయాధికారి దీప్తి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి పద్మజ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ లో ఆలేరు ఎఫ్ బి ఓ ఆధ్వర్యంలో సధాన్యం కొనగోలు కేంద్రం, మండలంలోని టంగుటూరులో వ్యాపన ఆధ్వర్యంలో ధాన్యం కొనగోలు కేంద్రాలను ఏడీఏ వెంకటేశ్వర రావు ప్రారంభించి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ మార్కెట్ కార్యదర్శి దివ్య, ఏఈఓలు రాకేశ్,నాగార్జున, శివకుమార్,మార్కెట్ సూపరవైజర్ శ్రీనివాస్ ,మార్కెట్ సిబ్బంది ధాన్యం కొనగోలు కేంద్రం నిర్వాహకులు స్వామి, సుధీర్,శ్రీనివాస్, ప్రశాంత్, , రైతులు , హామాలీలు పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పద్య,పౌరాణిక ,సాంఘిక నాటకాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు పద్య పౌరాణిక సాంఘిక నందినీ నాటకోత్సవాలు ప్రేక్షకులకు ఆకట్టుకుంటున్నాయి. నాల్గవ రోజు మంగళవారం సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు వారణాసి ఆంజనేయ శర్మ, ఖమ్మం జిల్లా సీనియర్ రంగస్థలం నటులు రంగాచార్యులు, సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకర్ లు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ నాటకోత్సవాల ప్రారంభానికి ముందుగా కమిటీ సభ్యులు, విచ్చేసిన ప్రేక్షకులు మిర్యాలగూడ వాసి ప్రముఖ ఆర్టిస్టు.. సాహితీవేత్త దాసి చిత్రానికి జాతీయస్థాయిలో అవార్డు పొందిన లిపిట్టంపల్లి సుదర్శన్‌లి అకాల మరణానికి చింతిస్తూ..సంతాపాన్ని తెలియజేసి ఒక నిమిషం మౌనం పాటించారు.ఉ10 గంటలకు ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారిచే ప్రదర్శింపబడిన లివిశ్వామిత్ర విజయంలి పద్య నాటకం, విశ్వామిత్ర విజయం నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది.సా.6:00 గం.లకు లలిత కళా సమితి టీజీ కళాక్షేత్రం కర్నూలు వారిచే లిశ్రీ కృష్ణ కర్ణార్జునీయంలి పద్య నాటకం ప్రేక్షకుల హర్షధ్వానాలతో మినీ రవీంద్రభారతి మారు మోగింది. నాటికల అనంతరం విచ్చేసిన అతిధుల చేతుల మీదుగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర రావు, జానకిరామ శర్మ, ఎండి ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్ పాల్గొన్నారు.

జానపద కథల్లో సర్వాయి పాపన్న చరిత్ర



నవతెలంగాణ-సూర్యాపేట

జానపదుల కథలలో సర్వాయి పాపన్న చరిత్ర బహుళ ప్రచారంలో ఉన్నదని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏలుగూరి గోవిందు,మడ్డి అంజిబాబు అన్నారు.బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 314 వ వర్థంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రజాసంఘాల భవనంలో చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.శారద కథలు వారు ఇతర జానపదాలు పాపన్న చరిత్రను కథలు, పాటల రూపంలో వినిపిస్తున్నారని తెలిపారు. వీరి నోళ్ళ నుంచి వెలువడే కథలు ఆధారంగానే పాపన్న చరిత్ర వెలుగులోకి వచ్చిందన్నారు.కర్నాటక రాష్ట్రంలోని భళారే ప్రాంతంలో ఒక బోయవాడి పాట ఆధారంగా ప్రముఖ జానపద పరిశోధకుడు ఏజే బోయల్ ద్వారా పాపన్న చరిత్ర ప్రాచుర్యం పొందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గునగంటి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ , బోడ సైదులు, సంఘం నాయకులు చికూరి ప్రకాశం, బొమ్మగాని వెంకన్న, బత్తిని సైదులు, దేశగాని వెంకటరాములు, ఎలుగూరి రామ్మూర్తి, ఆల్దాస్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ:బహుజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్థంతిని మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు.పార్టీలకతీతంగా పలువురు మర్రిగూడ బస్ స్టాప్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల నాయకులు పందుల రాములు గౌడ్,పిఎసిఎస్ చైర్మెన్ పందుల యాదయ్య గౌడ్,మర్రిగూడ టౌన్ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య,వల్లపు కేశవగౌడ్,జమ్ముల వెంకటేష్ గౌడ్, కొంపెల్లి నాగరాజు గౌడ్,వెంకటంపేట బాలయ్య, గునుగంటి యాదయ్య,మహేష్ గౌడ్,మల్లేష్ గౌడ్,గౌడ సంఘం నాయకులు,పలు పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్థంతి సందర్భంగా మంగళవారం పట్టణకేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ,బొబ్బల మనోహర్ రెడ్డి,సముద్రాల వెంకన్న, జిల్లా నాయకులు నకిరేకంటి లింగస్వామి గౌడ్, భూతరాజు శ్రీహరి, రావిరాల శ్రీను,తడకమళ్ళ శ్రీధర్,గణేష్ కొల్లూరు వెంకన్న కటకం నరేష్ బొబ్బలి శివ పుల్లయ్య దూస గణేష్,చెరుపల్లి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పంటఎండిన రైతులకు రూ.25 వేల నష్టపరిహారం, రూ.500 బోనస్ ఇవ్వాలి

చివ్వెంల :పంట ఎండిన రైతులకు 25 వేల నష్టపరిహారం, రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు రౌతు నర్సింహారావు, జూలకంటి సుధాకర్‌రెడ్డి,అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరారు.నీరు, విద్యుత్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు. సర్కార్ అలసత్వం వల్ల జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లున్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్,బీఆర్ఎస్ నాయకులు ఎర్పుల నగేష్,రాములు, మోర కోటేష్, తుర్క హరీష్,బానోత్ హరీష్, పెరుమాళ్ల దిలీప్,వేముల భిక్షం, కొమరగిరి ఉపేంద్రాచారి, తుర్క నాగరాజు, భిక్షం,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కీర్తి పురస్కార గ్రహీత శ్రీనివాస్‌కు సన్మానం

చిట్యాలటౌన్:మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయోద్యమ కారులు ఊరూరా గ్రంథాలయాలు అనే నినాదం గత 18 సంవత్సరాలుగా ముందుకు తీసుకెళ్తున్న అనుముల శ్రీనివాస్ కు ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు కీర్తిపురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం గుండ్రాంపల్లి గ్రంథాలయం పాఠక సమూహం గోపాగోని శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరిలో 2006 వ సంవత్సరం లో మొదలైన ఈ గ్రంధాలయోద్యమం ఈ రోజు ఉభయ తెలుగు రాష్ట్రాలలకు వ్యాప్తి చెందడం లో నా చిన్ననాటి మిత్రులు ,గుండ్రాంపల్లి ప్రజలు ,మేధావుల పాత్ర ఉండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వెలినినేడు గ్రంధాలయ వ్యవస్థాపక సభ్యులు గోలి అంజయ్య, గ్రంధాలయ కమిటీ సభ్యులు వెల్లంకి లక్ష్మణా చారి ,అంతటి శివలింగం ,గరిశే నర్సింహా ,మండలోజు శ్రీనివాస చారి, పాఠకులు దోర్నాల శివ, నక్కిర్తి రాధాకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



పంటకోత ప్రయోగాలు - దిగుబడి అంచనా

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

ప్రతి సంవత్సరం వానాకాలం , యాసంగి సీజన్లో రాష్ట్ర అర్ధగణాక శాఖ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అమ్మనబోలు రెవిన్యూ గ్రామం లో రైతులు ఎండి. ముజాహిద్ , సామ శంకర్ రెడ్డి పొలంలో మంగళవారం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సి. నిరంజన్ రావు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ విజయ్ కుమార్,జయమ్మ వరి పంటకు పంట కోత ప్రయోగం నిర్వహించారు. పంట కోత ప్రయోగంలో భాగంగా యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన పొలంలో 5ఎం5ఎం భాగంలో వరి పంటను కోసి, నూర్పిడి చేసి ,కొలత వేసి మొత్తం ఎకరానికి ఎంత దిగుబడి వస్తుందో అంచనా పద్ధతుల ద్వారా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో , మండల గణాంక అధికారి మల్లికార్జున్, అమ్మనబోల్ అగ్రి కల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శిరీష రైతులు , రమేష్, మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వర్తించాలి

- అడిషనల్ కలెక్టర్ ప్రియాంక



నవతెలంగాణ-కోదాదరూరల్

ఎన్నికల విధులు సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు.మంగళవారం పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.ఎన్నికల విధుల్లో పొరపాట్లు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకుని ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12 పూర్తిచేసి రెవెన్యూ సిబ్బందికి అందజేయాలన్నారు ఎన్నికల శిక్షణలో అందజేసిన నిబంధనలు, సూచనలను పూర్తిగా అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సీహెచ్.సూర్యనారాయణ, తహసీల్దార్ సాయిగౌడ్, మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనిల్ సంధ్యారాణి, ఆర్ఐలు రాజేష్,సుజిత్,ఎస్ఎల్ఎంటీలు విప్పర్ల రమేష్, చందా శ్రీనివాసరావు, ఏఎల్ ఎంటీలు ఎండి.హమీద్, వస్కుల రామారావు, డి.వెంకటేశ్వర్లు, తల్లడా శ్రీనివాసరావు,బొల్లికొండ కోటయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పలు మండలాల పీఆర్వోలు, ఏపీఆర్ఓలు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

విద్యార్థుల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో జ్ఞానేశ్వర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి అన్నారు. సూరం జ్ఞానేశ్వర్ రెడ్డి ఎస్ఎ సోషల్ పోచంపల్లి ఉద్యోగ విరమణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కొరకు టెట్ తప్పనిసరి అయినట్లయితే ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని అన్నారు. ఎలక్షన్స్ తర్వాత వెంటనే బదిలీలు ప్రమోషన్స్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి రాజారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల దామోదర్, మెతుకు సైదులు, నల్గొండ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర బాలుల హక్కుల సమితి ప్రధాన కార్యదర్శి రఘునందన్ ఎడ్ల సైదులు, పోచంపల్లి మండలం శాఖ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, అంజయ్య పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బాలగంగాధర్ రెడ్డి, అచ్చయ్య, నర్సింహా రావు, కవిత, నాగమణి, నిర్మల వీర బ్రహ్మాచారి గోపయ్య ప్రేమలత ధనమ్మ స్వాతి నవ్య పూర్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను చట్టసభకు పంపాలి

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

పేద ప్రజల పక్షాన నిత్యం పోరాడే సీపీఐ(ఎం) పార్లమెంటు అభ్యర్థి ఎం.డి జహంగీర్‌ను ఆదరించి గెలిపించి, పేదల పక్షాన చట్టసభకు పంపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న తనం నుండే రామన్నపేట ప్రాంతంలో ప్రజా సమస్యలపై ఉద్యమించారన్నారు. విద్యార్థి సంఘం నుండి ఎదిగి ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శిగా అనేక గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేశారాన్నారు. భువనగిరి పార్లమెంటుకు సీపీఐ(ఎం) అభ్యర్థిగా నిలబడుతున్న జహంగీర్‌ను రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఎంపిపి నాగటి ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, పిట్టల శ్రీనివాస్, పల్లె సత్యం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ కెమెరామెన్, కొరియోగ్రాఫర్‌లకు నంది అవార్డు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన పోలేపల్లి ధీరజ్ మాస్టర్ పోలేపల్లి శివరాం లకు నంది అవార్డు అందుకున్నారు. పోలేపల్లి ధీరజ్ మాస్టర్ శివరాం చిన్నప్పటి నుంచి షార్ట్ ఫిలిమ్స్ చేయడం పాటలు పాడటం నేర్చుకున్నారు.షార్ట్ ఫిలిమ్స్ సాంగ్స్ ఇప్పటికీ దాదాపు 25 చేసామని తెలిపారు. సోమవారం రవీంద్రభారతిలో 2022లో అమరుడైన సైనికుడు సాంగ్ కు బెస్ట్ కొరియోగ్రాఫర్,కెమెరామెన్ గుర్తింపుగా సోమవారం సాయంత్రం శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో సరస్వతి మాత ఉపసకులు శ్రీమాన్ దైవజ్ఞ శర్మ గారు నంది అవార్డును ప్రధాన ఉత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో సినీ రంగస్థల నటులు వై.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం

నవతెలంగాన -చిట్యాల టౌన్



మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఎంఎంయూ ప్రాజెక్ట్ లో 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఐఆర్సిఎస్ చైర్మెన్ గోలి అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో బిపి, షుగర్, నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు గ్రామంలో 100 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్యుడు ,ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ ఆకుల శశిధర్, డాక్టర్ ఎన్సీ రాములు ,పాల్గొని అక్కడికి వచ్చిన వృద్ధులకు చికిత్స అందించి సలహాలు ఇచ్చి సందేహాలు తీర్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మా సంస్థ ఒక రక్తదాన శిబిరాలే కాకుండా సామాజిక కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, యువజన కార్యక్రమాలు, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వారికి అందుబాటులో ఉండి తక్షణమే సహాయం అందించడం లాంటి కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి మారేడు శ్రీనివాసరెడ్డి ,ఎంసీ మెంబర్ సూరెడ్డి సరస్వతి, వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి ,ఆసరా స్వచ్చంధ సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ,చింతపల్లి వెంకన్న సద్దాం శ్రీనివాస్ మహేష్, గ్రామ పెద్దలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు

- 150 లీటర్ల నాటు సారా,3800 లీటర్ల బెల్లం స్వాధీనం , 19 మంది వ్యక్తులు అరెస్ట్



నవతెలంగాణ- నల్గొండ టౌన్

లోక్సభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రొహిబిషన్ , ఎక్సైజ్ డైరెక్టర్ ఆదేశానుసారం గత నెల 29 నుండి సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లాలోని 7 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 44 కేసులు నమోదు చేసి 9 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి బి సంతోష్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకర్లవకు వివరాలు వెల్లడించారు. ఈ దాడులోల్ల మొత్తం (150) లీటర్ల నాటుసారా, (3800) లీటర్ల బెల్లం పానకం, 490 కేజీల బెల్లాన్ని స్వాధీన పట్టుకున్నట్లు తెలిపారు. వీటి విలువ మొత్తం రూ 6,90,830 ఉంటుందన్నారు. ఈ దాడుల్లో నల్లగొండ, నకిరేకల్, చండూర్, నాంపల్లి, దేవరకొండ, మిర్యాలగూడెం హాలియా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, ప్రొహిబిషన్ సబ్-ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుల్ లు పాల్గొన్నార ని తెలిపారు. ఈ లోకసభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎక్సైజ్ కార్యాలయములో ప్రత్యేకముగా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారాయి మరియు మత్తు పదార్థములకు సంబంధించి సమాచారం ఉన్నట్లుయితే 08682224271 ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు .

ద్విచక్ర వాహనాలు దగ్ధం

నవతెలంగాణ -ఆలేరు టౌను

ఆలేరు పట్టణంలో భరత్ నగర్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అదేకాలనికీ చెందిన అందే చంద్రమౌళి ఇంటి ముందు పార్కు చేసిన రెండు ద్విచక్ర వాహనాలను దగ్ధం చేశారు. బాధితుడు చంద్రమౌళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | ఏప్రిల్ 03 . 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

పట్టణంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటను మార్కెట్లో గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు నేటి వరకు ప్రారంభించకపోవడం మూలంగా రైతులు కల్లాల వద్దనే మిల్లు యాజమాన్లకు తక్కువ ధరలకు అమ్ముకునే దుస్థితి ఏర్పడిందన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని చిట్యాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, మార్కెట్ యార్డులో రైతులు ధాన్యాన్ని అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బి.లింగయ్య, రైతు సంఘం నాయకులు గుండాల సత్తయ్య ,మేకల బిక్షం , కడకంచి రామలింగయ్య, బాల్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు రావుల చిన్న వెంకన్న ,దావనూరి అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలి

- రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్

నవతెలంగాణ-భువనగిరి

రైతులకు గిట్టుబాటు ధరతో పాటూ వెంటనే 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రైతు ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో కొడగోలు చేయాలని బోనస్ ప్రకటించాలని కోరుతూ కలెక్టరుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సందర్భంగా అమరేందర్ మాట్లాడారు. ఎండిపోయిన పంటలకు రూ. 25వేలు ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, జడ్పిటిసి బీరు మల్లయ్య, పిఎస్-ఎస్ పోచంపల్లి చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, నరేందర్ రెడ్డి, పట్టణ మరియు మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, సుధాకర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి గారు, రాచమల్ల శ్రీనివాస్, కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, నాయకులు సురపల్లి రమేష్ , ఎడ్ల సత్తిరెడ్డి, కంచి మల్లయ్య, సుభాష్, శివ, నాగు, సూరజ్, వెంకట్ చారి పాల్గొన్నారు.

పచ్చనిపల్లెల్లో... విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు

- మద్యం మత్తులో తూగుతున్న పల్లెలు
- పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్న మద్యం
- పెడదారి పడుతున్న యువత
- ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన బెల్ట్‌షాపుల జోరు కొనసాగింపు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎక్సైజ్ శాఖపరిధిలోని అన్ని మండలాల్లో బెల్టు షాపుల దందా మూడు ఫుల్ బాటిల్లు.... ఆరు బీరు బాటిళ్లుగా... కొనసాగుతుంది.ఎన్నికల నిబంధనలో భాగంగా లైసెన్స్ పొందిన వైన్‌షాప్ మినహా ఎలాంటి బెల్ట్ షాపులు నిర్వహించడానికి వీలు లేదు.కానీ సర్కిల్‌పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణ యథాతథంగా కొనసాగుతోందని బెల్ట్ షాపులు కొనసాగడానికి చాలావరకు వైన్‌షాప్ యజమానులు,బెల్ట్ షాపులకు మద్యం అమ్ముతూ తమ ఆదాయానికి లోటు లేకుండా చేసుకుంటున్నారు అని,సర్కిల్ పరిధిలోని మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

క్రెడిట్‌పై మద్యం సరఫరా

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ మద్యం అమ్మకానికి బెల్ట్ షాపులు మాత్రం కొనసాగుతుండడం,వీటికి అండగా వైన్‌షాప్ యజమానులే ఉండడం గమనార్హం.బెల్ట్‌షాపులకు మద్యం అమ్మకుండా చూడాల్సిన వైన్‌షాప్ యజమానులే ఎన్నికల కోడ్ ఉన్నదని బెల్ట్‌షాపులను నిర్వహించకుండా మూసేస్తున్న నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకొని,సదర్ బెల్ట్‌షాపు యజమానికి ఖాతాలు పెట్టి మరీ మద్యం సరఫరా చేస్తూ,అమ్మిన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారని,తెలిసిన వారికి తప్ప కొత్తవారికి బెల్ట్‌షాపులలో విక్రయించకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచిస్తూ మద్యాన్ని సరఫరా చేయటం,ఎన్నికల కోడ్ పేరు చెప్పి బెల్టుషాపులలో మద్యం ధరలు మరి అమాంతం పెంచి అమ్మడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఎనీటైం వైన్

గ్రామాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న బెల్ట్‌షాపులు సమయపాలన లేకుండా తెల్లవారుజామున నుంచి



అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది.గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టు షాపులకు అలవాటు పడి కూలి పనులకు సైతం వెళ్లకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో తూగుతున్నారు.ఒక మద్యం బాటిల్ పై ఎమ్మార్పీ రేటు కంటే 30 నుండి 40 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

యువత మద్యంకు బానిసలయ్యే ప్రమాదం

గల్లీ గల్లీ కో బెల్ట్ షాపు వెలిసిన నేపథ్యంలో భావితరానికి భారతపౌరులుగా పిలవబడే యువత కూడా మద్యం కు బానిసై పోయే ప్రమాదం నూటికి నూరుశాతం కనిపిస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలు జరిపే వారిని ప్రోత్సహించడం సరికాదని యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలంటే బెల్ట్ షాపులను తొలగించాలని అంటున్నారు.

పట్టించుకోని అధికారులు

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.హోటళ్ల, కిరాణాషాపులు బెల్ట్‌షాపులుగా తయారవుతున్నాయి.ప్రతి మండలంలో దాదాపు 200 పైగా బెల్ట్‌షాపులు ఉన్నాయి.తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కోట్ల రూపాయలలో అమ్మకాలు జరుగుతున్నాయి.వైన్‌షాప్,ఎక్సైజ్‌శాఖ అండదండలతో అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు నడుస్తున్నాయి.గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులపై దాడులు చేయొద్దని అందుకు ప్రతిఫలంగా ప్రతినెలా ఎక్సైజ్ శాఖ,పోలీస్ శాఖకు డబ్బులు ఇస్తున్నట్టు సమాచారం. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జనేధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పులపాలై రోడ్డున పడుతున్నాయి.చేసినకష్టమంతా తాగుడుకే దారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు.గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లర్లు గొడవలు జరగడానికి మద్యం కారణం అవుతుంది.బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యాచార్యలు తీసుకోవాలని పలువురు విన్నపం చేస్తున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టు షాపులను అరికట్టి గ్రామాలు శాంతియుతంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

చర్యలు తప్పవు : ఎక్సైజ్ సీఐ రజిత



గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవను.ప్రభుత్వ ఆదేశానుసారం ప్రస్తుతం తాము లిక్కర్‌పై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నాం.త్వరలో గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై దాడులు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి

నవతెలంగాణ-భువనగిరి

సమాజంలో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం యాదాద్రి జోన్ డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్ హెచ్ ఓలతో, ఇతర అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మంగళవారం భువనగిరిలో నిర్వహించిన ఈ సమావేశంలో యాదాద్రి జోన్‌లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యాదాద్రి జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక



ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని సూచించారు.ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా ... అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్ష కమిటీలు

- ముందస్తు సమాచారం ఇవ్వకుండా కమిటీలు ఎలా..?
- ఉపాధ్యాయులు రాజకీయ నాయకులా..?

నవతెలంగాణ-చింతపల్లి

పాఠశాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో ఎస్ఎంసీ చైర్మెన్లు కమిటీలను ప్రభుత్వం నిర్ణయించింది. అదే తరహాలో ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్ష కమిటీలను తీసుకువచ్చింది. అధ్యక్ష కమిటీలు పాఠశాల అభివృద్ధి కోసం కమిటీ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు జాయింట్ అకౌంట్ తీసి ఆ ఖాతాను ప్రభుత్వం వారికి అందజేస్తారు. ఆ యొక్క ఖాతాలో పాఠశాల అభివృద్ధి కోసం నిధులు సమకూరుస్తారని ఆ నిధులతో పాఠశాల అభివృద్ధి చేయవచ్చును. కానీ చింతపల్లి మండలంలో కురుమేడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా కమిటీలు వేసి మామ... అనిపించుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్ష కమిటీలు. కురుమేడు గ్రామంలోని సంఘాలు, సంఘ బంధాల లీడర్లు అధ్యక్ష ఎన్నికల్లో ఉంటారని ఎవరైతే మెజార్టీ స్థానంలో ఉంటే వారే అధ్యక్షులుగా ఉంటారని, కానీ పాఠశాల ఉపాధ్యాయులే ఒక రాజకీయ నాయకులుగా వ్యవరించి ఇష్టం వచ్చినట్లుపాఠశాల యాజమాన్యం కమిటీ అధ్యక్షులను ఏర్పాటు చేశారని పలువురు మహిళలు ,మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. కురుమేడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో అత్యధిక విద్యార్థులు ఉన్నప్పటికీ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విధంగా కాకుండా కురుమేడు ప్రభుత్వ పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయులు సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని దీనికి మద్దతుగా కొంతమంది రాజకీయ నాయకులు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను రద్దుచేసి అన్ని మహిళా సంఘాలు సంఘ బంధాలకు సమాచారం ఇచ్చి అప్పుడే ఎన్నికలు నిర్వహించాలని పలువురు సంఘ సభ్యులు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్ష కమిటీ రద్దుచేయాలి
కురుమేటి లక్ష్మమ్మ

ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కనీసం వివో ఏలు కూడా ముందస్తు సమాచారం ఇవ్వకుండా పాఠశాల అధ్యక్ష కమిటీలనుఏర్పాటు చేశారని, ఈ యొక్క కమిటీలు ఏకపక్షంగా ఉన్నాయని తక్షణమే ఈ యొక్క కమిటీలు రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

రాజకీయ నాయకులా వ్యవహరిస్తున్నారు
కురుమేటి వెంకటరమణ. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు



పాఠశాల యాజమాన్యం ఒక రాజకీయ నాయకుల వ్యవహరిస్తున్నారని, విద్యాబుద్ధులు నేర్పే పాఠశాల ఉపాధ్యాయులే నాయకుల వ్యవరించటం చాలా బాధాకరమని మళ్లీ ఎన్నిక చేపట్టాలని వారి కోరారు.

మహిళా సంఘాల వివోఏ లను సస్పెండ్ చేయాలి
గాదరి జంగయ్య , దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



మహిళా సంఘాలు సంఘ బంధాల అధ్యక్ష కార్యదర్శులకు వివరాలు తెలపకుండా, గ్రామంలోని వివోఏలు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని సమాచారం ఉన్నప్పటికీ ఏకపక్షంగా ఎన్నికలను నిర్వహణకు వారే కారణమని ఆరోపిస్తున్నప్పటికీ ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలని కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వరికుప్పల వెంకటయ్య రూపని నరసింహ, రవి, నాగరాజు, శ్రీకాంత్, రాంబాబు, శ్రీను, లక్ష్మణ్, సైదులు, జానీ, శంకర్, అంజి, నరేష్, శ్రీకాంత్, రవి, రమేష్ సుమారు 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో వీరేశం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామర కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నకిరెకంటి ఏసుపాదం,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

కూలీలకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మునగాల



ఉపాధి హామీ చట్టం కింద క్షేత్రస్థాయి లో పనిచేస్తున్న కూలీలకు వెంటనే వేత నాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు.పెరుగుతున్న ధరలు కనుగుణంగా ఉపాధిలో రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాం డ్ చేశారు.పని ప్రదేశంలో సౌకర్యాలు అమలు జరపాలని, చేసిన పనికి వారం రోజుల్లో డబ్బు చెల్లించాలని సూచించారు.ఎండ తీవ్రంగా ఉన్నందున కూలీలకు పని ప్రదేశంలో టెంట్ సౌకర్యంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టం అమల్లో అధికారయంత్రాంగానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఉపాధిహామీ చట్టరక్షణకు ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు వెంకన్న, తిమ్మారెడ్డి సైదిరెడ్డి నరేందర్, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

బుద్ధవనంను సందర్శించిన టూరిజం ఎండి రమేష్ నాయుడు

నవతెలంగాణ -నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనమును టూరిజం ఎండి రమేష్ నాయుడు మంగళవారం సందర్శించి బుద్ధావనంలో చేపడుతున్న పనులను అధికారులను తెలుసుకున్నారు. అనంతరం బుద్ధ చరిత వనం లోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి ప్రార్థనలు చేశారు. బుద్ధవనములోని బుద్ధ చరిత వనం, జాతక పార్కు ,స్థూప పార్కులను,వ్యూ పాయింట్ లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆచార్య నాగార్జునుడు నడియాడిన నేలలో బుద్ధవనాన్ని నిర్మించడం సంతోషంగా ఉందని బుద్ధ వనం మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.బుద్ధవనంలో 15కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, సోలార్ సిస్టం ట్యాంకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్వదేశీ దర్శన్ సెంట్రల్ ఇండియా స్కీం కింద విడుదల చేసిన 25 కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ మ్యూజియం, 3డి మ్యూజియంను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. . అనంతరం విజయ విహార్ మరియు లాంచి స్టేషన్ ను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వీరితో పాటు టూరిజం జి.ఎం ఉపేందర్ రెడ్డి,బుద్ధవనం ఓఎస్డీ సుదాన్ రెడ్డి, బుధవారం కన్సల్టెంట్ మరియు పురావస్తు నిపుణులు ఈమని శివ నాగిరెడ్డిని, సహాయ శిల్పి శ్యామ్ సుందర్,ఏ.ఈ నజీమ్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

పీఏసీఎస్ చిట్యాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రలైన వట్టిమర్తి, ఉరుమడ్ల, ఎలికట్టె, నేరడ లను అసిస్టెంట్ రిజిస్టర్ షణ్ముకచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ విజయకృష్ణ, ఎఈఓ లు మనిషా, రమేష్, వికాస్, సిఈఓ బ్రహ్మాచారి, నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నరేష్, సైదులు, పెంటయ్య, శ్రీశైలం ౦ పాల్గొన్నారు.

పదవికి వన్నె తేవాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామలరాంరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పదవికి వన్నె తేవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాములరాంరెడ్డి అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు న్యాయవాదులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మంగళవారం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, కోశాధికారి భానోత్ సురేష్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ కోర్టు పరిధిలో న్యాయస్థానాల పెంపు మౌలికవసతుల కల్పన, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.న్యాయవాదుల తమ సహాయసహకారాలను నూతన కమిటీ అందించాలన్నారు. ఎల్లవేళలా న్యాయవాదులందరికీ అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జక్కుల వీరయ్య, కాలువ శ్రీనివాసరావు,నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చెనగాని యాదగిరి,క్రాంతి, ప్రదీప్తి ,రమాదేవి పాల్గొన్నారు.

నవోదయలో ర్యాంకు సాధించిన యజ్ఞశ్రీ చంద్రహాస్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు మంచిర్యాంక్ యరమాల యజ్ఞశ్రీ చంద్రహాస్ సాధించడం అభినందనీయమని పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి మంగళవారం అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలపరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన యరమాల యజ్ఞ శ్రీ చంద్రహాస్ తండ్రి బాబు నవోదయలో ఉమ్మడి జిల్లాలోనే ఉత్తమ రైతు సాధించాడన్నారు.ప్రభుత్వ పాఠశాలలో 5వతరగతి విద్యను అభ్యసిస్తూ ఇలార్యాంకు సాధించడం ఎంతమందికి స్ఫూర్తిదాయకమన్నారు.గవర్నమెంట్ స్కూల్‌లో చదివి ఈ ర్యాంక్ సాధించడం గర్వకారణమని అభినందించారు.అనంతరం బాలున్ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

గీతకార్మికునికి ఆర్థికసాయం అందజేయాలి

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన బింగి లింగయ్య ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి వెన్నెముక విరిగి శాశ్వత వికలాంగునిగా మారే అవకాశాలు ఉన్న అతనికి గీత కార్మికులకు ప్రభుత్వం అందించే తక్షణ సహాయాన్ని అందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కీ బుచ్చయ్యగౌడ్ ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గౌడ కులస్తులు తరతరాల నుండి వస్తున్న కులవృత్తిలో భాగంగా తాటి,ఈత చెట్టు గీసి కల్లు అమ్ముకొని తన జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు.తాడెక్కే క్రమంలో జారిపడిన గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

వార్డులో హెల్త్‌క్యాంపు ఏర్పాటు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

మున్సిపాలిటీలోని 9వ వార్డులో చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రెగ్యులర్ గా చేసే ఏసిఎఫ్ టెస్టులను వార్డులో మంగళవారం హెల్త్ క్యాంపు పెట్టారు. ఈ క్యాంప్ లో కాలనీవాసులు అందరు కూడా పాల్గొని బిపి ,షుగర్ , తెమడ పరీక్షలు చేయించుకొని వారికి సంబంధించిన రోగాన్ని నిర్ధారణ చేసి వారికి మందులు పంపిణీచేశారు. ప్రతినెల ఈ కార్యక్రమం ఉంటుంది కాబట్టి అందరు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి చెక్ చేయించుకొని సరైన మందులు వాడాల్సిందిగా కౌన్సిలర్ బెల్లి సత్తయ్య కోరారు. ఈ కార్యక్రమంలో అగు అశోక్ ,చింతపల్లి బిక్షం, చింతకుంట్ల ఫన్నీ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ - చౌటుప్పల్



స్థానిక చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం కోర్టు స్టాఫ్ కు, న్యాయవాదులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ గౌరవ వైష్ణవి మహతి హాజరై మాట్లాడుతూ మతాల సారం ఒకటేనని అందరూ కూడా దైవచింతనతో మానవాళి శాంతి కొరకు ఆకాంక్షించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో స్థానిక బారసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాజా మోయుద్దుని , ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు గ,ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్ ,జాయింట్ సెక్రెటరీ జిల్లా రమేష్ , కోశాధికారి పడమటి మహిపాల్ రెడ్డి గారు సీనియర్ న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్ ,వాకిటి నరసింహారెడ్డి ,బాల్య వెంకటాచలం తడక మోహన్ ,ఎండి ఖయ్యూం పాష , పాల పరమేష్ , కానుగుల వెంకటయ్య , రాధా కిషన్ రావు జక్కర్తి శేఖర్ , మహిళా న్యాయవాదులు తల్లి స్వాతి , జ్యోతి ,కోర్టు సిబ్బంది ఖదీర్ , ఉమర్ ,మహేష్ ,అమల విమల ,స్వప్న , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.